ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HV 337

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 330

విజయవాడ, జూన్ 4, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

క్రొత్త పరివిత్తనములు

C 1612-S·CR 138-928, IET1444· IET2507· IET2812· IET2815· IET2881· IET3262· IR 26, JS 52-102· MR 1523· MR 1550· R P 9-4 అధిక దిగుబడినిచ్చు పరి విత్తనములు కేజీ రు. 2-00 లకు అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. విత్తనములు పరిమితము. తొందరపడండి. దయచేసి మనవారందరకు చెప్పండి. బాబూస్ సీడ్‌ఫారంస్, పోతునూరు, ఏలూరు — 534442.

విద్య ! వినయం !! విజ్ఞానం !!!

పూర్ణా ట్యుటోరియల్ కాలేజి
పూర్ణా తెలుగు మీడియం స్కూలు
పూర్ణా ఇంగ్లీషు మీడియం స్కూలు

లక్ష్మీపురం, గుంటూరు-2 ఫోన్ : 21223

4-6-75 నుండి అడ్మిషన్లు

ప్రిన్సిపాల్ : జి. పూర్ణచంద్రరావు, M A., LL. B., B. Ed.,
డైరెక్టరు : జి. సుజాత, (M A.) B Sc., B. Ed.,

"ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి సుస్థిర ప్రభుత్వం అవసరం"

గుజరాత్‌లో మూడవదఫా ఎన్నికల పర్యటనలో ప్రధాని ఇందిర ఉద్ఘాటన

బుల్సార్, జూన్ 3— దేశం ఈనాడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని సుస్థిర ప్రభుత్వం మాత్రమే ఈ సంక్షోభాన్ని పరిష్కరించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఆమె నేడిక్కడ గుజరాత్‌లో మూడవదఫా పర్యటన సందర్భంగా ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ వ్యవసాయ పారిశ్రామికరంగాలలో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని, అయితే దుర్భిక్షం, తదితర ప్రకృతి వైపరీత్యాలు ఈ పురోగతికి అవరోధంగా నిలిచాయని ఆమె అన్నారు. ప్రసంగ వ్యాప్తంగా వున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ప్రభుత్వంపై దాడికి ప్రతిపక్షాలకు అవకాశం కల్పించిందని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ నాడు కావలసింది సుస్థిర ప్రభుత్వమని. ఈ ప్రభుత్వం మాత్రమే ప్రజల సమస్యలను పరిష్కరించగలదని ఆమె ఉద్ఘాటించారు.

బహిరంగ సభకుముందు నగరంలో వర్షం పడింది. ప్రజలు బహిరంగసభకు రాకుండా పికెటింగ్ చేయడానికి కొంతమంది విద్యార్థులు ప్రయత్నించారు.

అంతకుముందు పార్టీ కార్యకర్తలతో సమావేశంలో ప్రసంగిస్తూ, అవినీతిమయ పరిపాలనపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికిందని ఆమె అన్నారు. నక్సలిజం పెరగడానికి కారణం కాంగ్రెస్ పార్టీకి తొడ్పడవలసిందిగా శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

జనతా ఫ్రంట్‌పై ప్రధాని విమర్శ

పనీర్, సూరత్ జిల్లా, జూన్ 3— జనతా ఫ్రంట్‌పై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు తిరిగి తీవ్ర విమర్శలు చేశారు. వ్యక్తులకి ఒక విధానం, కార్యక్రమం అంటూ లేని జనతా ఫ్రంట్ లక్ష్యం కేంద్ర ప్రభుత్వాన్ని బలహీనపరచడమేనని అన్నారు.

సూరత్‌కు 15 కిలోమీటర్ల దూరంలో వున్న పనీర్ గ్రామంలో రోడ్డు పక్కన ఏర్పాటుచేసిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి, కరువులు, కాటకాలతో, ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు బాధపడినప్పుడు ఈ పార్టీ లేదా ప్రజలకు సాయపడలేదని, దీనికి పమ్మెలకు, ఆందోళనలకు దిగడం ద్వారా అవసరమైన ప్రాంతాలకు ఆహారధాన్యాలు సరఫరా కాకుండా అడ్డుతగిలాయని అన్నారు.

వార్ధా జిల్లాలో సంపూర్ణ మద్యనిషేధం

బొంబాయి జూన్ 3— వార్ధా జిల్లాలో సంపూర్ణ మద్యనిషేధాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

గుజరాత్ ఎన్నికలలో తమదే విజయమని ఇందిరాగాంధి, బారువాలు పోటాపోటీగా ప్రకటించారు !

బస్సుబోల్తాపడి 22 మందిమృతి

బంగ్లాదేశ్‌లో సంఘటన

ఢాకా, జూన్ 3— ఇక్కడకు 22 కిలోమీటర్ల దూరంలో వున్న బామాతరి పెరీటవద్ద ఒక్క ప్రయాణికుల బస్సు ఒకటి నదిలో పడిపోగా 22 మంది మరణించారు.

నగర బారామాటికు వెళ్ళవలసిన ఈ బస్సు ఫెరీ ఎక్కుకుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇప్పటికి 21 భౌతికకాయాలను కనుగొన్నారు.

చనిపోయినవారిలో ముగ్గురు పోలీసులు స్పెషల్ బ్రాంచ్, కండక్టర్ వున్నారు చనిపోయినవారిలో ఎక్కువమంది పిల్లలు.

గాయపడినవారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

అడవులపై అధిక భారం స్థాయి పనిచేయడం రెండు రోజుల పనివేళలు జూన్ తొలి నేడేని ప్రారంభం కానున్నట్టు ఏనాటి వార్త.

ఎగుమతుల పరపతికై ప్రత్యేక ఆర్థికసంస్థ ఏర్పాటు

వాణిజ్య మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ సూచన

న్యూఢిల్లీ, జూన్ 3— ప్రపంచ పరిణామం మార్కెట్టులో మాంద్యం ఏర్పడిన కారణాన, ఎగుమతులకు ఎక్కువ ఎరకు మిగిల్చవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎగుమతులకు పరపతి సౌకర్యం కల్పించే పనికు దేశంలో వాడకం పెరగడం వల్ల ప్రభుత్వం మరింత మౌలికమైన కర్యలు చేపట్టవలసి వస్తుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ నేడు సూచనప్రాయంగా చెప్పారు.

ఎగుమతుల ప్రోత్సాహ మండలులు, రాష్ట్ర ప్రభుత్వాల ఎగుమతి సంస్థలు ప్రముఖ ఎగుమతి సంస్థల ప్రతినిధులు మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ఛటోపాధ్యాయ ఈ సూచనను చేశారు. ఈ సంవత్సరానికి ఒక ఫ్యూహాన్ని రూపొందించాలని ఆయన కోరారు. గత సంవత్సరపు ఎగుమతులు స్థాయిలను నిలబెట్టడమేకాక, 1975-76 సంవత్సరంలో మరి 200 కోట్ల రూపాయలు ఎక్కువ సంపాదించాలని ప్రభుత్వం దిశతో వుందని ఆయన అన్నారు.

వాణిజ్యపరమైన ఉత్పత్తి స్థలాలను పూర్తిగా ఉపయోగించుకోడానికి సంబంధించి లైసెన్సుల విధానాన్ని, ఇతర కార్యక్రమాలను మరింత మెరుగుపరిచేయడానికి అంగీకరించి మంత్రిత్వ సంస్థను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం తలపెట్టినట్టు శ్రీ ఛటోపాధ్యాయ ప్రకటించారు.

ఎగుమతులకు ఋణ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేక ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటుచేయడానికి గల అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఆసియా ఆసియా, ఆఫ్రికా, ఆగ్నేయ ఆసియాలలోని వర్తమాన దేశాలు ఇప్పుడు సాంఘిక, ఆర్థికాభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ప్రముఖంగా పాల్గొనే పరిస్థితిలో భారతదేశం వుండాలని వాణిజ్య శాఖ మంత్రి చెప్పారు.

ఆ విధంగా చేయాలంటే "అభివృద్ధి చెందిన దేశాలతో సాంకేతిక నైపుణ్యాలలోను, శక్తి సామర్థ్యాలలోను, ప్రత్యేకించి మధ్యతరగతి, అడిషనల్ తరహా సాంకేతిక నైపుణ్యాలలో, సమాన స్థాయిలో వుండడమే కాకుండా, ఆయా దేశాలను పరపతి కల్పించే స్థితిలో కూడా వుండాలి" శ్రీ ఛటోపాధ్యాయ చెప్పారు.

దిగుమతి విధానంవల్ల అందుకు సంబంధించిన ఇతర ప్రోత్సాహకాలవల్ల ఉత్తరంగా వుండాలన్న ఎగుమతులు.

వాణిజ్య వేత్తల వివిధ కోర్కెలను గురించి తర్కిస్తూ, ఎగుమతులకు తోడ్పడడానికి మరిన్ని సంప్రదాయ పద్ధతులపై ఆధారపడకుండా అవసరాన్ని అంగీకరిస్తూ, అయితే, ప్రతి రకమైన పాలిక, ఆర్థిక లక్ష్యాల పరిధిలో అలాచించాల్సిన విషయం మనస్సులో వుంచుకోవాలని వాణిజ్య మంత్రి చెప్పారు.

ఉప్పుటేరులో పడవ మునిగి ఏడుగురి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— దావానలం మండి గొల్లపాలెంనుంచి లక్ష్మీపురం తీసుకొనిపోతున్న ఒక చిన్న పడవ నిన్న ఉప్పుటేరు ప్రదేశమవద్ద మునిగిపోయినట్టు నెడిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మరణించినవారిలో ముగ్గురు మగవాడు, ముగ్గురు స్త్రీలు, ఒక బాలిక వున్నారు. మిగిలినవారు ప్రాణాలతో బయటపడ్డారు.

వివరితమైన సమాచారం తెలియవస్తూ వర్షపు తుఫాను వచ్చినందుగా బోటు తల్లకిందులైనట్టు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలకు పీకింగ్ సంసిద్ధత

ఢాకా, జూన్ 3— బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పడానికి చైనా సిద్ధంగా వున్నది.

ఈ విషయం ఢాకాకు అధికారిత్యా సమాచారం చేరింది. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనే విషయమై తర్వలో అమలుగుతుంటవచ్చునని లేదా ఎప్పుడు అయినా ప్రారంభం కావచ్చునని అధికారులంటున్నారు.

రాయిడ పీకింగ్‌లో పాకిస్తాన్ రాయబారిగా పనిచేసి, ఇప్పుడు రంగూన్‌లో బంగ్లాదేశ్ రాయబారిగా వుంటున్న కైసర్ హ్యాంగాయాంగ్ వెడుతూ కొన్ని రోజులు పీకింగ్‌లో ఆగి చైనా అధికారులతో చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ షేక్ ముజిబుర్ రహమాన్, జూన్ 23వ తేదీన పార్లమెంటు ఎన్నికలు సమావేశాన్ని ఏర్పాటుచేసినట్టు ఢాకా వార్త.

శాల్యూట్-4 ప్రయోగాలు

బాలాసోర్ యూనియన్, జూన్ 3— అంతరిక్షంలో వున్న బాలాసోర్ రాకెట్ కేంద్రం శాల్యూట్-4 లో శాస్త్రజ్ఞులు సమ్మేళన కార్యక్రమంలో భాగంగా విన్న అస్ట్రోఫిజికల్ ప్రయోగాలు నిర్వహించారు.

రాకెట్ సక్రమంగా పని చేస్తున్నది. అంతరిక్ష యాత్రికులు కూడా ఆరోగ్యంగా వున్నారు.

గ్రామీణ విద్యుదీకరణకై ఆంధ్ర మరి నాలుగు రాష్ట్రాలకు 5 కోట్ల ఋణం

న్యూఢిల్లీ, జూన్ 3— అయిదు రాష్ట్రాలలోని 700 గ్రామాలకు విద్యుచ్ఛక్తి పథకం కల్పించేందుకై ఉద్దేశించిన 3 పథకాలకు 5 కోట్ల 41 లక్షల రూపాయల మేరకు ఋణాలను గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ మంజూరు చేసింది.

ఈ పథకాలు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించినవి.

ఈ కార్పొరేషన్ ఇంతవరకు 702 పథకాలకై వివిధ రాష్ట్రాలకు 443 కోట్ల రూపాయల మేరకు ఋణాలను మంజూరుచేసింది.

దానిని మూడవదానిగేళ్ళలో ఈ పథకాలన్నీ పూర్తయ్యేవరకి 82 వేల గ్రామాలకు అదనంగా ఎనభై వేల పంపుసెట్లు విద్యుచ్ఛక్తి అందించి, వ్యవసాయంపై ఆధారపడిన ఒకటిన్నర లక్షల కుటుంబాలకు ఇతర అవసరాలకు కూడా విద్యుచ్ఛక్తి అందిస్తుంది.

ఇప్పుడు మంజూరుచేసిన 13 పథకాలలో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మధ్యప్రదేశ్‌లలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించినవి.

ఈ అయిదు పథకాలవల్ల 3500 పంపుసెట్లకు, 300 గ్రామీణ పరిశ్రమలకు, విద్యుచ్ఛక్తి పథకాలు అందిస్తుంది. ఇళ్ళకు, వాణిజ్య సంస్థలకు కూడా ఈ పథకాలు అందిస్తుంది.

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, జూన్ 3— విశాఖపట్టణానికి 350 కిలోమీటర్ల నైరుతిగా బంగాళాఖాతం పశ్చిమ మధ్య భాగంలో వాయుగుండం ఏర్పడింది.

ఈ వాయుగుండం మరింత ఉధృతమై నెమ్మదిగా వాయవ్యదిశగా సాగే అవకాశాలున్నట్టు ఇక్కడి వాతావరణ పరిశోధన కేంద్రం ప్రకటించింది.

వాయవ్య లావోస్ పట్టణంలోకి విమోచన దళాల ప్రవేశం

హాంకాంగ్, జూన్ 3— వాయవ్య లావోస్‌లోని రాష్ట్ర రాజధాని నగరం పాంథెలేరిలోకి లావోస్ విమోచన దళాలు ప్రవేశించినట్టు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

విమోచన దళాలకు ఆ పట్టణంలో ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, పెద్దలు, పోలీసులు పెనగా స్వాగతం పలికినట్టు ఆ వార్తాసంస్థ వెల్లడించింది.

పెడ్యూలు కులాలు, తెగలకై ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్

కేంద్రం నిర్ణయించినట్టు వెనుకబడిన కులాల కమిషనర్ వెల్లడి

అకోలా, జూన్ 3— హరిజనులు, గిరిజనులు తదితర వెనుకబడిన కులాల వారి ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించేందుకై ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్టు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

జిల్లాపరిషత్తులు, ఉపాధిపథకాలు, పరిశ్రమలు, ప్రభుత్వరంగం అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, పేదవర్గాల ప్రజలలో ఆర్థిక సుస్థిరత నాటగలిగే పద్ధతిలో కృషిచేయవలసిందిగా వెనుకబడిన కులాల కమిషనర్ శ్రీ శంకరరావు మాట నిన్న వెల్లడించారు.

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన హరిజనులపై ఏమైన హింసలు అత్యాచారాలు జరిగిన సంగతులను పత్రికలలో వచ్చినవి స్వయంగా పరిశీలించడానికై అమరావతి వచ్చారు.

కృష్ణాజిల్లా గ్రామంలో నక్సలైట్ల పేరుతో చందాల వసూలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— కృష్ణాజిల్లా దివి తాలూకాలోని పెద్దపోలు గ్రామంలో శ్రీ కొర్రపాటి వెంకటేశ్వరరావు ఇంటిలో గతరాత్రి సుమారు తెలియని కొందరు వ్యక్తులు నక్సలైట్లమని చెప్పి పదివేల రూపాయలు బలవంతంగా ఇవ్వమని బలవంతంచేశారు. వెంటనే అక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

అయితే, శ్రీ కొర్రపాటి వెంకటేశ్వరరావు వద్ద దొరికిన 300 రూపాయలు వారికి ఇచ్చారు.

తదనంతరం శ్రీ వెంకటేశ్వరరావు మేనల్లుడు శ్రీ కొర్రపాటి సాంబశివరావు సుమారు 300 రూపాయలు వారు వసూలుచేసుకొని "మాకు అంతా అయింది" అని వెళ్ళారని తమ ఉపాయాలు ప్రేల్చారని అవస్థ మానుకలో పేర్కొన్నారు.

త్వరలో థాయిలాండ్ విదేశాంగ మంత్రి పీకింగ్ పయనం

బ్యాంకాక్, జూన్ 3— చైనాతో సంబంధాలు నెలకొల్పుకునే విషయమై సంప్రతింపులు జరపడానికి తాను ఈ నెలాఖరులో పీకింగ్ వెళ్ళనున్నట్టు థాయిలాండ్ విదేశాంగమంత్రి దాటిదాయిటూన్ ఆహ్వానం చెప్పారు.

చైనాతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలని తాను కోరుకున్నట్టు పీకింగ్‌కు తాను కబురు పంపిన వారంలో పంపిన కేబిల్‌కు ఇంకా సమాధానం రాలేదని, అయితే థాయిలాండ్‌తో దౌత్య సంబంధాలకు తాను సిద్ధంగా వున్నట్టు చైనా ప్రకటించినందు వల్ల, సమాధానం రావలసిన అవసరం లేదని దాటిదాయి నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

సాంస్కృతిక ప్రదర్శనలు

అహ్మదాబాద్, జూన్ 3— గుజరాత్ ఆంధ్ర మహాసభ ఈ నెల 4, 5 తేదీలలో నగరంలో తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 1975వ సంవత్సరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా ప్రకటించిన కారణంగా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఈ ఉత్సవాలలో హైదరాబాదుకు చెందిన ఒక బుర్రకథ దళం ప్రదర్శన ఇస్తుంది.

గుజరాత్‌లోని ఇతర తెలుగు సంఘాలు తమ ప్రతినిధులను పంపుతాయని నేడు ఇక్కడి ఆంధ్ర మహాసభ కదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పదవ తరగతి విద్యార్థులు, 6 హాస్టళ్ళు లాట్స్, రిక్షా పనులలో 5 వ క్లాసు నుండి మెడికల్ ఎంట్రెన్స్‌వరకు శిక్షణ ఎంట్రెన్స్ పరీక్షలో గత సంవత్సరము 308 కి 93 మంది ఎన్నుకోబడ్డారు. ఎంట్రెన్స్‌లో అడ్మిషన్లు జూన్ 11 నుండి

శాంతా కాలేజి ఫోన్: 21522 గుంటూరు-2

2 వ తరగతి నుండి ఇంటర్ వరకు 500 విద్యార్థులు బాసలు. రిక్షా పనులకలిగి నప్పటినుండి 10 వ క్లాసువరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలో శిక్షణ

శాంతా కాన్వెంట్—చీరాల

ఇంగ్లీషు & తెలుగు మీడియము స్కూలు. ఫోన్ 543.

అడ్మిషన్లు జూన్ 4 నుండి. క్లాసులు జూన్ 12 నుండి. వీధి నాటకములు. వివరాలకు 50 పైసల స్టాంపుతో వ్రాయండి. పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.

ప్రతిభాని కేతన్

బాలబాలికల వసతి విద్యాలయం

మాచవరం, విజయవాడ-4

ప్రవేశ ప్రారంభం : జూన్ 11 వ తేదీ

★ రుసుము :— నర్సరీ నుండి 10వ తరగతి.
★ నర్సరీ నుండి 8వ తరగతి వరకు మాత్రమే ప్రోత్సాహ విద్యార్థులకు ప్రవేశము కలదు.
★ 7వ తరగతి బాయిస్ పరీక్షలలోని మార్కులను బట్టి 8వ తరగతిలో ప్రవేశము లభించును.
★ జూన్ 1 వ తేదీ నుండి 7వ తేదీ వరకు అప్లికేషనులు స్వీకరించబడును.
★ 8, 9 నెలలు 10 రోజులో ప్రవేశ పరీక్షలు నిర్వహించబడును.
★ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పరీక్షా తరగతులు కలవు.
★ బాలబాలికలకు ఆధునిక సౌకర్యములు గల హాస్టల్ వసతి గలదు.

అట్లూరి బాలకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్.

గొప్ప ప్రారంభం !

4-6-75 బుధవారం

పారడైజ్ బార్-కం-రెస్టారెంట్

3 వ లైను — బ్రాడీపేట — గుంటూరు-2

ఈ ప్రారంభోత్సవ శుభ సందర్భమున

"M.B.L. బీర్ మ్యూజికల్ నైట్"

సాయంత్రము గం. 6-00 ల నుంచి రాత్రి గం. 11-00 ల వరకు జరుగును.

ఉచితం ! ఒక బీర్ బాటిల్ ఉచితం !!

మీరు తీసుకొనే ప్రతి M.B.L. బీర్‌కు మరి ఒక బీరు అదనంగా ఉచితంగా పొందగలరు.

మరియు లక్కీ డిప్ కలదు.

: ఈ సదవకాశాన్ని జారవిడువకండి ! :

ఎర్రని ఎండలను జయించే అతిచల్లని M.B.L. లాగర్ బీర్

మైసూరు బ్రువరీస్ వారి తయారీ

పారడైజ్ బార్-కం-రెస్టారెంట్ ప్రారంభోత్సవ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఈస్టిండియా బీర్ & వైన్స్

గుంటూరు-2.

డిస్ట్రిబ్యూటర్స్: మైసూరు బ్రువరీస్ లిమిటెడ్, బెంగళూరు

పారడైజ్ బార్-కం-రెస్టారెంట్ ప్రారంభ సమయమున మా శుభాకాంక్షలు

పిల్లల ఆధునిక రెడీమేడ్ దుస్తులకు

కిడ్డీస్ కార్నర్

బ్రాడీపేట — 3వ లైను — గుంటూరు.

1975 జూన్ 4 బుధవారం	1975 జూన్ 5 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర వైశాఖ బు॥ దశమీ: రా॥ 8.35 ఉత్తరాభాద్రమా॥ 2.23 వర్జ్యం: రా॥ 3.31 నుంచి 5.16 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర వైశాఖ బు॥ ఏకాదశీ: రా॥ 10.09 రేవతి: రా॥ 4.39 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శ్రీ పాయ్ సూచన

ఎట్టకేలకు విజయవాడలో చెప్పుకోదగిన ఒక చిన్నపరిశ్రమకు — స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి — మొన్న కేంద్ర మంత్రి శ్రీ పాయ్ ప్రారంభోత్సవం చేయడం ముదావహం.

పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలు వున్నా, విజయవాడ ప్రాంతాన్ని ఈ విషయంలో మొదటి నుంచి నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదనడం నిస్సందేహం. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించగల స్తోమత గల వారికి వాటిపట్ల కంటె సులభంగా లాభం వచ్చే వ్యాపారాలపై దృష్టి వుండడం ఇందుకు ఒక కారణం కాగా, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంకూడా కొంత వరకు కారణమని చెప్పాలి. మొన్న విజయవాడ సభకు అధ్యక్షత వహించిన శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ ఈ విషయంలో లోగడ రాష్ట్ర ప్రభుత్వం తమ తండ్రి శ్రీ వెలగపూడి రామకృష్ణకు తగినంతగా ప్రోత్సాహ మివ్వనందువల్లనే ఆయన తమిళనాడు వెళ్ళవలసి వచ్చినదని పేర్కొన్నారు.

తనకు ప్రభుత్వం నుంచి తగినంతగా ప్రోత్సాహం లభించకపోయినా, శ్రీ రామకృష్ణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో విధాల తోహదం చేశారు. మన రాష్ట్రంలో చక్కెర, సిమెంటు, ఎరువులు మొదలైన పరిశ్రమలకు పునాదులు వేసింది ఆయనే. విజాతికి, భవిష్యత్తులో స్పాంజ్ ఐరన్ ఆవశ్యకతను ఆయన ఏనాడో 1962 లోనే ఊహించి, దాని ఉత్పత్తిని గురించి ఆలోచించారంటే ఆయన దూరదృష్టిని అర్థంచేసుకోవచ్చు.

ఆయన కన్న కల ఇంత కాలానికి ఫలించడం, దేశంలో మొట్టమొదటి స్పాంజి ఐరన్ ఫ్యాక్టరీ విజయవాడలో ఏర్పడడం జరిగింది. ఉక్కు తయారీకి పరోక్షంగా తోడ్పడే స్పాంజి ఐరన్‌ను ఉత్పత్తిచేసే ఈ కర్మాగార నిర్మాణానికి అయిన ఖర్చు కోటి 25 లక్షల రూపాయలు మాత్రమే. అయినప్పటికీ, కేవలం దేశంలో లభించే వనరులతో, భారతీయ నిపుణుల విజ్ఞానంతోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరగడం సంతోషదాయకం. భవిష్యత్తులో దేశంలో ఇట్టి ఫ్యాక్టరీలు మరికొన్ని తలయెత్తడానికి ఇది శుభారంభం.

అయితే, ఈ సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ పాయ్ చేసిన సూచన జాగ్రత్తగా పరిశీలించదగినట్టిది. భారీ ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తికావడానికి చాలా కాలం పట్టగలదని, అందువల్ల చిన్న తరహా ఉక్కు కర్మాగారాల నిర్మాణానికే ప్రాధాన్య మివ్వాలని, ఉక్కు ఉత్పత్తి ప్రణాళికలను ఈ దృష్టితో పూర్తిగా పునరాలోచించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన పేర్కొన్నారు.

ఇది నిజమే కావచ్చు. మధ్యతరహా, చిన్న తరహా నీటి వనరులు ఎంత అవసరమైనా, అవి ఎంత సత్వర ఫలితాలను సమకూర్చినా, భారీ నీటి పారుదల పథకాలను నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. దీర్ఘకాలికమైన వాటి విస్తృత ప్రయోజనాలను చిన్న తరహా, మధ్య తరహా పథకాలు కల్పించలేవు.

అదే విధంగా చిన్న తరహా ఉక్కుకర్మాగారాలను త్వరగా నిర్మించడం సాధ్యమన్న మాట నిజమైనప్పటికీ, భారీ ఉక్కుకర్మాగారాల నిర్మాణాన్ని విడిచిపుచ్చడం మంచిది కాదు. సేలం, హోస్పేట ఉక్కు కర్మాగారాల నిర్మాణ కృషి సాగిపోతుండగా, అనుమానంలో పడిపోయిన విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని నిలిపివేయరాదన్న ఆందోళనపై ఇట్టి సూచనలు నీళ్ళు చల్లడమే కాగలదు. వేలాది ప్రజలకు ఉద్యోగావకాశాలను కల్పించడమే కాక, ఆయా ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధికి ఎంతో తోహదం చేయగల, భారీ ఉక్కుకర్మాగారాలను దేశంలోని ఆయా ప్రాంతాలలో చడీ చప్పుడు లేకుండా నెలకొల్పి, ఆంధ్రదేశానికు రాకరాక వచ్చిన ఈ భారీ పథకాన్ని కూలు జరపవచ్చే సరికి రకరకాల అడ్డంకులు, కుంటి సాకులు, బుజ్జగింపులు రావడం విడ్డూరం. చిన్న తరహా ఉక్కు కర్మాగారాలు భారీ కర్మాగారాలకు అవరోధం కానక్కర లేదు వాటి ప్రయోజనాలు వాటివే. అందువల్ల, నిర్మాణం ఆలస్యంగా పూర్తి అయినా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితీరవలసిందే. ఈ సందర్భంలో ఏవేవో సాకులు చెప్పడంవల్ల ఆంధ్రులలో అసంతృప్తి తీవ్రంకావడమే జరుగుతుందనడం నిస్సందేహం.

పాక్ నుంచి 33 వేల బేళ్ళ ముడి ప్రత్తి

ఇండియాకు రవాణా

న్యూఢిల్లీ, జూన్ 3— 33 వేల బేళ్ళ ముడి ప్రత్తితో పాకిస్తాన్ నౌక ఒకటి కరాచీ నుంచి ఇండియా బయలు దేరిందని పాకిస్తాన్ రేడియో నిన్న ప్రకటించింది.

ప్రస్తుతం కరాచీ రేవులో వున్న ఇండియా నౌకలో కొంచె కాలంలో మరికొంత సరకు నింపవస్తున్నారు.

ఇటీవల ఉభయ దేశాలమధ్య జరిగిన ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ ఇండియాకు రెండు లక్షల బేళ్ళ ప్రత్తిని సరఫరా చేస్తుంది.

గుజరాత్ ఎన్నికలలో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ

—శ్రీవి. సి. శుక్లా విశ్వాసం

న్యూఢిల్లీ, జూన్ 3—గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీకి పూర్తి మెజారిటీ లభించగలదన్న ఆశాభావాన్ని శ్రీ విద్యాచరణ్ శుక్లా వ్యక్తం చేశారు.

గుజరాత్‌లో కాంగ్రెసు ఎన్నికల ప్రచార నిర్వహణాధికారిగా వుండున్న శ్రీ శుక్లా ఎన్నికల సమీపిస్తున్న కొలది కాంగ్రెసు పార్టికి ప్రజల సహకారం పెరుగుతున్నదని మీడియా వారితో అన్నారు.

దౌర్జన్యకర్యలకు ఒడిగట్టడంద్వారా ఎన్నికల విజయాలను కొల్పోతున్నవిషయాన్ని ప్రజలు గుర్తించడం మంచిదని ఆయన అన్నారు. గుజరాత్ ప్రజలు దౌర్జన్యాన్ని సహించబోరని ఆయన అన్నారు.

కొన్ని ప్రతిపక్షాలు ఒక పథకంతో కాంగ్రెసు పార్టీ ఎన్నికల సభలను భగ్నం చేస్తున్నవిషయాన్ని శ్రీ శుక్లా ఆక్షేపించారు.

పార్టీల మార్పిడికి తీవ్ర ప్రతిఘటన

పార్టీల మార్పిడిని కాంగ్రెసు పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, దాన్ని నిరోధించడానికి ఉద్దేశించిన బిల్లును పూర్తిగా బలపరచగలమని ఆయన అన్నారు.

పెరుకు కమిటీ తన నివేదికను పార్లమెంటు వర్షాకాల సమావేశం ప్రారంభమైన మొదటివారంలో సమర్పించగలదని వుంటుందని ఆయన తెలియజేశారు.

జనతాఫ్రంట్, కమ్యూనిస్టు పార్టీల కలతో ఎన్నికలలో కాని, ఎన్నికల తర్వాతి కాని కాంగ్రెసుపార్టీ ఎట్టి పొత్తు పెట్టుకోనబోదని శ్రీ శుక్లా స్పష్టపరిచారు.

గుజరాత్‌లోని "ఇందిరా బ్రిగేడ్"తో తన పార్టికి ఎట్టి సంబంధం లేదని ఆయన అన్నారు.

గుజరాత్‌లో దౌర్జన్య సంఘటనలకు అర్.ఎస్.ఎస్., విద్యార్థి పరిషత్తులు ప్రధానంగా బాధ్యతవహించవలసి వుంటుందని శ్రీ శుక్లా పేర్కొన్నారు.

తమ ఓటమి తప్పదని భయపడుతున్న ప్రతిపక్షాలు దాన్ని కప్పిపుచ్చుకొనడానికి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శ్రీ శుక్లా మండిపడ్డారు.

గుజరాత్‌లో మూడు దఫాలుగా పోలింగ్

గుజరాత్ ప్రభుత్వోద్యోగులు ముందుగా ప్రకటించినట్టు ఆరవ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభించిన పక్షంలో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ముందుగా నిర్ణయించినట్టు రెండు దఫాలు కాక, మూడు దఫాలుగా జరగవచ్చునని నిన్న అహమ్మదాబాద్‌లో విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెయు సంఘాలు వివిధ సంఘాల ప్రతినిధులు 250 మంది నిన్న సమావేశమై సమ్మె ప్రతిపాదనను ఆమోదించారు.

ఇది ఇలా వుండగా, పోలింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు ఎలెక్షన్ కమిషన్‌తో తర్చలు జరుపుకుని వుంది.

సమ్మెలో పాల్గొనని ఉద్యోగుల సహాయంతో రెండు దఫాలకు బదులు మూడు దఫాలుగా ఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అసలు కార్యక్రమం ప్రకారం జూన్ ఎనిమిదవ తేదీన 95, 11వ తేదీన 87 నియోజకవర్గాలలో పోలింగ్ జరగవలసి వుంది.

13 మంది అరెస్టు

బరోడా, సూరత్, కర్జన్, వంతమహల్ జిల్లా తాలూకాలలో కాంగ్రెసు ఎన్నికల పథంపై రాళ్ళు రువ్విన సంఘటనల సందర్భంగా ఇప్పటివరకు 13 మందిని పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టు అయినవారిలో జనతా ఫ్రంట్, కె. ఎం. ఎల్. పి అనుయాయులు వున్నారు.

'గుజరాత్‌లో జనతా ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించండి'

రాష్ట్ర భవిష్యత్తు ఈ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి వున్నదని ప్రజలకు జె. పి. విజ్ఞప్తి

రాజకోట, జూన్ 3— గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొని "గడ్డిగా" జనతాఫ్రంట్ అభ్యర్థులకు ఓటు చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిచేశారు.

ఆయన గత రాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ "ఈ ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీల మధ్య పోరాటం కాదు. గుజరాత్ భవిష్యత్తును నిర్ణయించవలసినవి. మొత్తం దేశం దృష్టి ఈ ఎన్నికలపైనే వుంది" అని అన్నారు.

దేశం స్వాతంత్ర్యమైన తర్వాత ఈ "ఫ్రంట్" గొప్ప ప్రయోగం అని ఆయన అన్నారు. గుజరాత్ ఎన్నికల ఫలితాలు కేవలం ఈ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనవి కావని. దీని ప్రభావం కొద్ది నెలల్లో జరగనున్న రాష్ట్ర మెంబరీ ఎన్నికలపై కూడ వుండగలదని శ్రీ జయప్రకాశ్ ఉద్ఘాటించారు.

కేవలం ఒక రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు వచ్చినంత మాత్రాన పరిస్థితి, ప్రధానమైన నిర్ణయాలు గైకొనవలసింది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి, కేంద్ర ప్రభుత్వంలో మార్పు అవసరమని ఆయన అన్నారు.

జనతాఫ్రంట్ అనేది పార్లమెంటు ఎన్నికలకు మాత్రమేకాక, ఆ తర్వాత అది ఒక పార్టీగా రూపొందాలని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

తాము ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ, కడచిన ఏడాది నవనిర్మాణ సమితి ఆందోళన ఫలితంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, ఇది దేశచరిత్రలో దారిత్రాత్మక సంఘటన అని శ్రీ జె. పి. అన్నారు.

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఏపక్షం

శ్రీ చిమన్‌భాయి వ్యతిరేకత

రాజకీయ పార్టీల మార్పిడిని తాము వ్యతిరేకిస్తున్నట్టు కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష అధ్యక్షుడు శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నిన్న ఇక్కడ చెప్పారు.

అవినీతి ఆరోపణలపై న్యాయ విచారణ

రాజకోట, జూన్ 3— గుజరాత్‌లో జనతా ఫ్రంట్ అధికారంలోకి వచ్చిన పక్షంలో శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలగురించి న్యాయవిచారణ జరపగలమని జనతా సంఘ అధ్యక్షుడు నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కె. ఎం. ఎల్. పి.తో ఫ్రంట్‌కు ఎట్టి రహస్య ఒప్పందం లేదని. గుజరాత్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు కె. ఎం. ఎల్. పి. తోడ్పాటు కావలసినా ఎటి ఒప్పందం పెట్టుకొనబోదని శ్రీ అద్వాని అన్నారు.

ఎన్నికలలో ఫ్రంటుకు పూర్తి మెజారిటి రాలేదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు.

జనసంఘపై హులవీయ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 3— కాంగ్రెసు ఎన్నికల పథకాలను భగ్నం చేయడానికి ఒక పద్ధతిలో అల్లర్లు చేస్తున్నారని, వీరంతా జనసంఘానికి చెందినవారని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ హెచ్. డి. హులవీయ నేడిక్కడ చెప్పారు.

సోమశిల ప్రాజెక్టు — నెల్లూరు జిల్లాకు కొంగుబంగారం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సోమశిల ప్రాజెక్టుకు నేడు కంకుస్థాపన చేయనున్నారు.

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకాలో సోమశిల అనే గ్రామం వద్ద పెన్నానదిపైన సోమశిల ప్రాజెక్టు నిర్మించబడుతుంది. నెల్లూరు పట్టణానికి పశ్చిమంగా 50 మైళ్ళ దూరంలో ఈ ప్రాంతం వుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన నదులలో పెన్నానది ఒకటి. గోదావరి, కృష్ణానదుల తర్వాత దీనిని చెప్పుకోవాలి. ఈ నది కర్ణాటక రాష్ట్రంలో పుట్టి కేవలం కొండప్రాంతపు పుట్టి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాలమీదుగా ప్రవహించి నెల్లూరుకు 15 మైళ్ళ తూర్పున బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి అకస్మాత్తుగా చాలా ఉధృతంగా వరదలు వస్తుంటాయి.

పెన్నానది జలాలను సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనకరంగా వినియోగించుకొనేందుకు చాలాకాలం నుంచి అనేక పథకాలను పరిశీలించడం జరుగుతోంది. ఈ నదిపైన కడప జిల్లాలో అనేకచోట్ల వద్ద, నెల్లూరు జిల్లాలో సింగంపట్ట, ఇల్లూరు వద్ద ఆనకట్టలు కూడా కట్టడం జరిగింది. అయినా, ఇంకా చాలాభాగం పరంతా ఈ ఆనకట్టల మీదుగా సముద్రంలో కలిసి వృథా అయిపోతోంది.

పెన్నానదిలోని నీటిని ఇంకా ఎక్కువ ప్రయోజనకరంగా వినియోగించుకొనే ఉద్దేశంతో రూ. 33.62 కోట్ల ఖర్చుతో సోమశిలవద్ద పెన్నానది మీద ఒక జలాశయాన్ని నిర్మించే సమగ్రమైన పథకం ఒకటి రూపొందించడం జరిగింది. దీని నిర్మాణం నవంబరు రెండు దశలలో పూర్తిచేయాలని కుంటున్నారు. దీని తొలిదశ పనులు అక్టోబరు నెలలో ప్రారంభమవుతాయి. ప్రణాళికలో చివరి సంవత్సరం అయినందుకు ఆమోదంకూడా లభించింది. దీనికి అధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం తొలిదశ నిమిత్తం 1973 నవంబర్‌లో రూ. 17.20 కోట్ల రూపాయలు మంజూరుచేసింది.

తొలిదశలో ముఖ్యమైన అన్ని అంశాలు ఈక్రింది విధంగా వుంటాయి

	రూ. లక్షలలో
1. భూమి పరిహారం, పునరావాసానికి	300_00
2. ఆనకట్ట నిర్మాణానికి	882_03
3. కాలువలకు	204_00
4. భవనాలకు	40_00
5. రోడ్లు, వంతెనలకు	20_00
6. యంత్రాలు, ఇతర ఖర్చులు, నిర్వహణ ఛార్జీలు	253_93
మొత్తం రూ.	1700_00

తొలిదశ

ప్రాజెక్టు తొలిదశలో ఆనకట్ట ఎడమ పార్శ్వం నుంచి 30 మైళ్ళ పొడవున ఉత్తరపు కాలువ, ఆనకట్ట కుడి పార్శ్వం నుంచి మరొక 54 మైళ్ళ పొడవున దక్షిణపు కాలువ, సంగం ఆనకట్ట ఎడమ పార్శ్వంనుంచి 43 మైళ్ళ పొడవున కాలవ కూడా నిర్మించబడతాయి. విడికోలు ప్రత్యేకమైన పథకంగా అమోదించబడి ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న కొన్నూరు కాలువ కూడా ఈ ప్రాజెక్టులో ఒక భాగంగానే వుంటుంది.

ఈ ప్రాజెక్టు తొలిదశవల్ల పెన్నా డెల్టా క్రింద ప్రస్తుతంవున్న మొదటి, రెండవ పంటల మాగాణి ఆయకట్టు, పైనపేర్కొన్న కాలువలకింద ప్రస్తుతంవున్న మాగాణి ఆయకట్టు దాదాపు 2.843 లక్షల ఎకరాలకు స్థిరపడుతుంది. తొలిదశలో ఉత్తరపు కాలువక్రింద ఆత్మకూరు తాలూకా, దక్షిణపు కాలువ క్రింద ఆత్మకూరు రావూరు తాలూకాలు, కొన్నూరు కాలువ క్రింద కావలి తాలూకా లాభిస్తాయి

రెండవ దశలో మరొక 1.15 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు కి తమకు వీలవడం జరుగుతుంది. కొనసలవారి ఆయకట్టు వివరాలు ఈ దిగువ పొందుపరచబడ్డాయి.

	తొలిదశ లక్షల ఎకరాలలో	రెండవదశ లక్షల ఎకరాలలో
1. పెన్నాడెల్టా మొదటి పంట		
మాగాణి	1.80	1.95
రెండవ పంట		
మాగాణి	0.10	0.10
2. ఉత్తరపు కాలువ మొదటి పంట		
మాగాణి	0.158	0.158
3. దక్షిణపు కాలువ మొదటి పంట		
మాగాణి	0.16	0.16
పిటిపాసు మెరక		0.21
4. కావలి కాలువ మొదటి పంట		
మాగాణి	0.22	0.22
పిటిపాసు మెరక		0.50
5. కొన్నూరు కాలువ మొదటి పంట		
మాగాణి	0.17	0.17
పిటిపాసు మెరక		0.44
మొత్తం	2.848	3.998

తొలిదశ అంచనాలను పరిశీలిస్తే రెండవ దశలో రావూరు, వింధంగిరి తాలూకాలకు సేద్యపు నీటి సౌకర్యాలను విస్తరింపజేయడానికి గల అవకాశాలపై కొంతవరకు లాభం చేకూరుతుందని తెలుస్తోంది.

తొలిదశ పూర్తయితే దాదాపు 6.25 కోట్ల విలువగల 33 840 టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా ఉత్పత్తి అవుతాయి. వార్షికంగా ప్రభుత్వానికి సుమారు రూ. 13.51 లక్షల నికరాదాయం లభిస్తుంది.

ఆనకట్ట వివరాలు

నదీగర్భంలో 1060 అడుగుల పొడవున 125 అడుగుల ఎత్తుగల మట్టి ఆనకట్ట నిర్మించబడుతుంది. మట్టి ఆనకట్టకు ఎడమవైపున 1463 అడుగుల పొడవుగల రాతి ఆనకట్ట నిర్మించబడుతుంది. అడుగు భాగం కూడా దీనిలోనే వుంటుంది. ఈ అడుగు భాగం 130 అడుగుల పొడవు వుంటుంది. ఇది రాతి ఆనకట్ట మధ్యలో నిర్మించబడుతుంది.

మట్టి ఆనకట్ట నిర్మాణం మొదటిదశలో పూర్తి అయింది. అడుగు భాగం మొదటి దశలో క్రిస్టలైజ్ వరకు నిర్మించబడుతుంది. రెండవ దశలో 00'40' వైజాగ్ కి బాటలు పని ఎస్టిమేటుచేయబడుతాయి.

ఆయకట్టుకు అనుకూలంగా వుండే విధంగా కాలువలు మొదటిదశలో నిర్మించబడుతాయి. అదేవిధంగా ఆయకట్టుకు అవసరమైన వైజాగరకు ఈ కాలువలను పెడిచ్చి చేయడం జరుగుతుంది.

నిర్మాణ కార్యక్రమం

అయిదవ పంచవర్ష ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టు మొదటిదశ చేర్చబడింది. పంచవర్షప్రణాళిక ఈ నిర్మాణం పూర్తికావడానికి కార్యక్రమం రూపొందించబడింది.

మొదటిదశ పూర్తి అయినప్పుడు పెన్నానది డెల్టా, ఇంకా కాలువల క్రింద 1848 లక్షల ఎకరాల మేర ఆయకట్టు స్థిరీకరణ చేయబడుతుంది. దాని వలితంగా 1.38 240 టన్నుల మేరకు అదనంగా ఆహారధాన్యాలు ఉత్పత్తి కావడానికి వీలుంటుంది. వీటి విలువ రు. 6.25 కోట్లు వుంటుంది.

ప్రాజెక్టు రెండవ దశ పూర్తి అయిన తరువాత అదనంగా 1.15 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించబడుతాయి. దీనివల్ల అదనపు పంట 46 815 టన్నులు వుంటుంది. దీని విలువ దాదాపు 3.[illegible] కోట్లువుంటుంది. ఆహార ధాన్యాల కొరతవున్న ప్రస్తుత సమయంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంతపు రైతులు, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు మెరుగుపడతాయి అందువల్ల దేశానికి ఆహారపరిస్థితి మెరుగుపడి ప్రభుత్వం ఆర్థిక స్తోమత పెరుగుతుంది.

సినాయ్, గోలాన్ హైట్స్ నుంచి ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణ

ఫోర్, సాదత్‌ల మధ్య అంగీకారం

కయిరో, జూన్ 3—ఎర్రసముద్రంలో శాంతి సాధనకు నిరాయుధులు. గోలాన్ హైట్స్‌నుంచి ఇజ్రాయెల్ వైదొలగడం, ఆ తర్వాత జెనీవా మహాసభ జరగడం అవసరమని ప్రెసిడెంట్ జెరాల్డ్‌ఫోర్డ్, ప్రెసిడెంట్ అన్వర్ సాదత్‌ల మధ్య అంగీకారం కుదిరినట్టు పాల్జర్గ్‌ల నివేదికపై ఈజిప్షియన్ వర్గాలవారు తెలియజేశారు.

ఈ సమావేశంలో ఎర్రసముద్రంలో శాంతి సాధనకు ఈజిప్టు సెక్యూరిటీ ప్రభుత్వం సూచనలు చేసిందని, అలాగే అమెరికా కూడా సెక్యూరిటీ సూచనలు చేసిందని ప్రెసిడెంట్ సాదత్‌కు పాటు పాల్జర్గ్ తెలిపిన ఈజిప్షియన్ ప్రతినిధివర్గం తెలియజేసింది.

ఇది ఇలా వుండగా, ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఈజిప్షియన్ వార్తా సంస్థ ఫోర్-సాదత్ చర్చలు జయప్రదమని ప్రకటించింది

ఇజ్రాయెల్ నిర్ణయంపట్ల సాదత్ హర్షం

పాల్జర్గ్ (ఆస్ట్రియా), జూన్ 3— సూయెజ్ కాల్వ పొడవునా తన సేనలను తగ్గించుకోవాలన్న ఇజ్రాయెల్ నిర్ణయం "చాలా ప్రోత్సాహకరంగా" వున్నదని ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ చెప్పారు.

"ఇది శాంతిసాధనకు ఒక ముందడుగు" అని అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ వర్ణించారు.

సూయెజ్ కాల్వ పొడవునా పైనికులను, టాంకులు, శతఘ్నులను తగ్గించాలన్న ఇజ్రాయెల్ నిర్ణయం "శాంతివైపు ఒక ముందడుగు" అని కూడా సాదత్ వర్ణించారు.

ఇజ్రాయెల్‌తన పైనిక బలాన్ని తగ్గించుకున్నపక్షంలో ఇజ్రాయెల్‌కు చెందని పౌకలు అయితాలు కాక ఇతర సామగ్రిని ఇజ్రాయెల్‌కు సుమారొని వెళ్ళడానికి ఈజిప్టు అనుమతించవచ్చునని అనుకుంటున్నారు

ఒకవారి శాంతి ఒప్పందం కుదిరిన తర్వాత ఎర్రసముద్రం తెరుచుకోవచ్చే ఇజ్రాయెల్ నౌకలుకూడా సూయెజ్ కాల్వగుండా ఎటు వెళ్ళడానికి కయిరో అనుమతించవచ్చునని కూడా ఆ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఇజ్రాయెల్ ప్రకటన

జెరుసలెం, జూన్ 3 — గురువారం నాడు సూయెజ్ కాల్వను తిరిగి తెరవవచ్చునని వెంటనే మహాద్భుత మార్పుగా సూయెజ్ కాల్వకు తూర్పువైపున తమ సాయుధ దళాలను తగ్గించాలన్నట్టు ఇజ్రాయెల్ నిర్ణయం వర్షిస్తోందని కాంతివాదన వైపు ఒక ముందడుగు అని సమితి కార్యదర్శి కర్ వాల్డీమ్ ప్రకటించాడు.

సమితి ప్రధాన కార్యదర్శి కర్ వాల్డీమ్ హర్షం

న్యూయార్క్, జూన్ 3— సూయెజ్ కాల్వను తిరిగి తెరవాలన్న ఈజిప్టు నిర్ణయం, సూయెజ్ కాల్వకు తూర్పువైపున తమ సాయుధ దళాలను తగ్గించాలన్న ఇజ్రాయెల్ నిర్ణయం వర్షిస్తోందని కాంతివాదన వైపు ఒక ముందడుగు అని సమితి కార్యదర్శి కర్ వాల్డీమ్ ప్రకటించాడు.

శ్రీ ఎం. కరుణానిధి 52వ జన్మదినోత్సవం

మద్రాసు, జూన్ 3— తన 52వ జన్మదినోత్సవం సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి డి.ఎం.కె. వ్యవస్థాపక నాయకుడు సి. ఎన్. అన్నాదురై ప్రవేశపెట్టిన రాష్ట్రస్వయం పరిపాలనాధికారం సాధనకోసం కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

తమ పార్టీ లక్ష్యసాధనకు రాష్ట్ర స్వయం పరిపాలనాధికారంకోసం ఎత్నాంచయడానికైనా సంకోచించనని శ్రీ కరుణానిధి తమ జన్మదినోత్సవ సందేశంలో పేర్కొన్నారు.

స్వర్గీయ అన్నాదురై, డి. కె. నాయకుడు స్వర్గీయ ఇ. వి. రామస్వామి నాయకర్ల సమాధులను సందర్శించి, పుష్పమాలలను వుంచడంతో ముఖ్యమంత్రి నేడు తమ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రముఖన్యాయవాది శ్రీ వి. పూర్ణచంద్రరావు మృతి

విజయవాడ, మే 3— విజయవాడలో ప్రముఖ న్యాయవాది, శ్రీ వల్లభనేని పూర్ణచంద్రరావు గతరాత్రి వెల్లూరు ఆస్పత్రిలో మరణించారు. శ్రీ పూర్ణచంద్రరావు గడ కొద్ది రోజులుగా అస్వస్థులుగా వున్నారు.

ఆయన వయస్సు 53 సంవత్సరాలు. శ్రీ పూర్ణచంద్రరావుకు భార్య, కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు. విజయవాడ మునిసిపల్ హైస్కూల్ ఫీనర్ డాక్టర్ వి. శివరామకృష్ణయ్య వీరి అల్లుడు. పేర్కొనదగిన ప్రముఖులు, న్యాయవాదులు, ఇద్దరు శ్రీ పూర్ణచంద్రరావు కుటుంబానికి తమసానుభూతి తెలియజేశారు.

థాయిలెండ్ నుంచి అమెరికా యుద్ధ విమానాల నిష్క్రమణ

జూన్ 15వ తేదీనాటికి పూర్తికాగలదట

బ్యాంకాక్, జూన్ 3— అగ్నేయాసియాలో ఇంకా మిగిలివున్న 17 అమెరికన్ ఎఫ్-4ఇ యుద్ధ విమానాలను యుటాపావో వైమానిక స్థావరం నుంచి జూన్ 15వ తేదీనాటికి ఉపసంహరించుకోనున్నట్టు థాయిలెండ్ సుప్రీం కమాండ్ ప్రధాన కార్యాలయం నిన్న ప్రకటించింది.

ఈ ఎఫ్-4ఇ విమానాలు బ్యాంకాక్‌కు దక్షిణంగా 110 కిలోమీటర్ల దూరంలో వున్న యుటాపావో వైమానిక స్థావరంలో వున్నాయి

బ్యాంకాక్‌కు ఈశాన్యంగా 480 కిలోమీటర్ల దూరంలో కోరాట్ వైమానిక స్థావరంలో వున్న ఎఫ్-111 యుద్ధ విమానాలను కూడా జూన్ 15వ తేదీనాటికి ఉపసంహరించుకోగలరనుకూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

థాయిలెండ్‌నుంచి అమెరికా విమానాల ఉపసంహరణ రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు జరుగుతున్నది.

థాయిలెండ్‌లోని 7500 మంది అమెరికన్ వైనికులు జూన్ నెలాఖరులు స్వదేశం వెళ్ళిపోతారని కూడా వైనిక ప్రధాన కార్యాలయం తెలియజేసింది.

ఈ 7500 మంది అమెరికన్ వైనికులు నిష్క్రమించినా థాయిలెండ్‌లో అమెరికన్ స్థావరాలలో ఇప్పటికి 19500 మంది అమెరికన్లు వుంటారని ఆ ప్రకటనలో వివరించారు.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

భారతీయ చలన చిత్రాలు

"ఇండియన్ సినిమా టుడే" అన్న పేరుతో కవితా సర్కారి తాను వ్రాసిన పుస్తకంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన అన్నిముఖ్య విషయాలను తర్చించాడు. ఎవరో ఒక నిర్మాతనో, దర్శకుడినో, నటినో పంత షపెట్టడానికి అనో ఈ గ్రంథం వ్రాయలేదు. భారతీయ చలన చిత్రాలను గురించి తన భావాలను విస్తృతమైనదిగా అనో ఈ గ్రంథంలో వివరించాడు. (స్టెర్లింగ్ పబ్లిషర్స్ ప్రయివేట్ లిమిటెడ్, న్యూఢిల్లీ—16. వెల 15 రూపాయలు)

కవిత (అసలు అసలుపేరు రీటా రే) ప్రముఖ సినీ విమర్శకురాలు. భారత దేశంలో మ, ప్రపంచంలోను వున్న ప్రముఖ సినీపత్రికలలో అనో వ్రాస్తూవు

వ్యయకర్తనం అమలుకు కట్టుదిట్టమైన చర్యలు

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 2— విత్తాపరమైన పరిస్థితి దృష్ట్యా వ్యయకర్తనానికి దారులను తగ్గించి, ద్రవ్య లోటును అదుపు చేయడానికి కొన్ని తీవ్రమైనవి, నిర్దిష్టమైన ద్రవ్యోల్బణ నిరోధక చర్యలను కేంద్రప్రభుత్వం గైకొనవలసివస్తోంది.

ప్రణాళికపరమైన వ్యయాన్ని అత్యంత తగ్గించడం, ఆర్థిక వేరాలను దాదాపు సగానికి తగ్గించడం. కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం ఏకాయలలో నిగిడ రూపంలో చెల్లింపును మరికొంత తగ్గించడం మొదలైనవి ఈ చర్యలలో ఉన్నాయి.

తొలుత గైకొన్న ద్రవ్యోల్బణ నిరోధక చర్యలద్వారా తాను సాధించినదానిలో కొన్నిటి పరిస్థితులకనుగుణంగా ప్రభుత్వము కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇబ్బందులకు తోడుగా గైకొన్న చర్యల వివరాలు ప్రభుత్వం ఎరిగి ఉన్నప్పటికీ, ఈ పరిస్థితి కూడా సహేతుకమైనదిగా ప్రభుత్వోద్యోగులు స్వీకరించేలా చేయడానికి ఉద్దేశించినట్టి కార్యక్రమాన్ని రూపొందించాయి.

"సాంఘిక సేవాకార్యక్రమాలు, సంస్థ సంస్కరణలలో భారత మహిళల పాత్ర" అన్న అంశంపై 10 వ తేదీన వ్యాసరచన పోటీ జరుగుతుంది. డి. ఎస్. ఎం. దాని కంటే పాఠకులలో జరిగే ఈ పోటీలను దర్శకులను ఢిల్లీ మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారి, విజయవాడ—2 అనే చిరునామాకు ఈ నెల 12 లోగా పంపాలి.

ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు జానపద నృత్యాలు, జానపద సంగీత పోటీలు, లలిత సంగీత పోటీలు (తెలుగు, హిందీ), శాస్త్రీయ సంగీతం (తెలుగు) పోటీలు వుంటాయి. ఈ విభాగానికి ఎంట్రీలను శ్రీమతి కోకా రత్నమాల, విజయవాడ—1 అనే చిరునామాకు ఈ నెల 10 వ తేదీలోగా పంపాలి. జుర్రకథ, ఏకాంకిక కథల కార్యక్రమాలు వుంటాయి.

ఈ కార్యక్రమాలలో అదిక సంఖ్యలో మహిళలు పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని శ్రీ సంజీవ కుమార్ జిల్లా అధికారి శ్రీమతి శిరిసా విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం

విజయవాడలో నాలుగు రోజులపాటు కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 2— ఈ నెల 10వ తేదీ నుంచి వాలుగు రోజులపాటు అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఇక్కడ ఏర్పాటు చేయబడినాయి. విజయవాడ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ జి. వి. రావు అధ్యక్షతన మొన్న జరిగిన అధికార, అనధికారుల సమావేశంలో ఇందుకు సంబంధించి విస్తృత కార్యక్రమాన్ని రూపొందించారు.

"సాంఘిక సేవాకార్యక్రమాలు, సంఘ సంస్కరణలలో భారత మహిళల పాత్ర" అన్న అంశంపై 10 వ తేదీన వ్యాసరచన పోటీ జరుగుతుంది. డి. ఎస్. ఎం. దాని కంటే పాఠకులలో జరిగే ఈ పోటీలను దర్శకులను ఢిల్లీ మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారి, విజయవాడ—2 అనే చిరునామాకు ఈ నెల 12 లోగా పంపాలి.

ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు జానపద నృత్యాలు, జానపద సంగీత పోటీలు, లలిత సంగీత పోటీలు (తెలుగు, హిందీ), శాస్త్రీయ సంగీతం (తెలుగు) పోటీలు వుంటాయి. ఈ విభాగానికి ఎంట్రీలను శ్రీమతి కోకా రత్నమాల, విజయవాడ—1 అనే చిరునామాకు ఈ నెల 10 వ తేదీలోగా పంపాలి. జుర్రకథ, ఏకాంకిక కథల కార్యక్రమాలు వుంటాయి.

ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని శ్రీ సంజీవ కుమార్ జిల్లా అధికారి శ్రీమతి శిరిసా విజ్ఞప్తి చేశారు.

తనను హత్య చేసేందుకు కుట్ర జరుగుతున్నట్లు శ్రీ లక్ష్మణదాసు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, జూన్ 2— శ్రీకాకుళం జిల్లాలో కాంగ్రెసువాదులుగా పేర్కొనబడుతున్న కొందరు వ్యక్తులతో కూడిన ముఠా ఒకటి తనను హత్య చేయడానికి కుట్ర పన్నుతున్నదని ఎండాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఆకులపాటి లక్ష్మణదాసు నేడిక్కడ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ కుట్రపై విస్తృతమైన దర్యాప్తు జరిపి, కుట్రదారులను పట్టుకోవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కుట్రదారులు వెనుకవున్నది శ్రీకాకుళం జిల్లాలో శ్రీ పట్టి దేవీదాసు వర్గానికి చెందినవారని మంత్రి పరోక్షంగా ప్రస్తావించారు.

శ్రీ లక్ష్మణదాసు అస్వస్థత కారణంగా ఇక్కడి కింగ్‌కార్టి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తాను ఆస్పత్రిలో వుండగా నే తనను హత్య చేయడానికి కుట్ర జరిగిందని, హత్య చేసిన వారికి లక్షరూపాయలు ఇస్తామని కూడా కుట్రదారులు సిద్ధపడ్డారని శ్రీ లక్ష్మణదాసు తెలియచేశారు.

కడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా ఆయనపై హత్యాప్రయత్నాలు జరిగాయి. అయితే పోలీసుల జాగరూకతవల్ల అవి ఫలించలేదు.

హత్యచేయాలన్న కుట్ర వెనుక నక్సలైట్లు కూడా వున్నారా అని అడుగగా, కుట్రదారులు హత్యచేసేందుకు వారిని (నక్సలైట్లు) కూడా వినియోగించి వుండవచ్చునని మంత్రి చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల కార్యక్రమాలు పెరిగిపోతున్నాయని, పట్టణాలకే ఇటీవల సమాచారం అందకపోగా హత్యలు ఆ జిల్లాలో జరిగాయని ఆయన చెప్పారు.

పదమూడున్నరవారికి 50 వేల రూపాయల బహుమతి ప్రకటించబడిన ప్రముఖ నక్సలైట్ పైలా వాసుదేవరావు ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌లో సమావేశమైన అనుచరులతో మంచిపాలా సమావేశం జరిపారని, పోలీసులకు సమాచారం అందిందనీ కూడా వారిని పట్టుకోవలేక పోయారని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

తనను హత్యచేయదలచుకున్న ముఠాలో వున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల పేర్లను తాను ముఖ్యమంత్రికి, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలకు సమర్పించగలనని మంత్రి ప్రకటించారు.

బోర్డ్, జూన్ 2— జనతా మాజీ ప్రధాని ఇషాకు పాటో నేటి ఉదయం ఇక్కడ కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 74 సంవత్సరాలు గల పంచ్ తరం అయినకు వోబెల్ శాంతి బహుమతి లభించినది.

పశ్చిమాసియాలో శాంతి సాధనకు అవకాశాలు

శిఖరాగ్ర చర్చలు ముగిసిన సందర్భంగా ఫోర్డ్, సాదత్‌ల ఆశాభావం

సాల్జ్‌బర్గ్ (ఆస్ట్రియా) జూన్ 2— అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్, ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ శిఖరాగ్ర చర్చలు నేడిక్కడ ముగిసాయి. "అన్వేషణల శ్రేయస్సు దృష్ట్యా" పశ్చిమాసియాలో శాంతిసాధన యత్నాలు సఫలం కాగలదని వారు ఆశాభావం ప్రకటించారు.

శాంతి సూత్రాలపై తాను ఇంకా "తుది నిర్ణయానికి రావలసి ఉన్నదని," వచ్చే నెలలో తాను ఆ ప్రతిపాదనను ప్రకటించగలనని ఫోర్డ్ వ్యక్తిగా ప్రకటించిన ఒక ఫోర్డ్ విలేకరులతో అన్నారు. సాదత్ ఆయన పక్కనే వున్నారు.

విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇందులో చర్చ గురించి తామిరు నిర్ణయాలు గైకొనలేదని ఫోర్డ్ అన్నారు.

"అనేక ప్రత్యామ్నాయా లున్నాయి. నిర్ణయమంటూ ఎవైనా జరిగినట్లు వివిధ దేశాలకు తగిన సమయం రాలేదు" అని ఫోర్డ్ అన్నారు.

అధ్యక్షుడు సాదత్ ఇంగ్లీషులో మాట్లాడుతూ, శాంతి సాధన మార్గంపై కైరో తిరిగివెళ్ళే తన మార్గదర్శకత్వం గలవని, కైరో సందర్శించవలసిందిగా ఫోర్డ్‌ను ఆహ్వానించానని, వీరంతరం ఆయనతో సంప్రదించి పెట్టుకోగలనని అన్నారు.

వీరి చర్చలకు గొప్ప విలువనూ ముందే, శాంతికాంక్షను వ్యక్తంచేసే సూచనగా, సూయెజ్ కాలువప్రాంతంనుంచి తమ కవచాన్ని బలాన్ని టాంకులలో సగభాగాన్ని 45 కిలోమీటర్ల దూరం ఉపసంహరించుకొంటున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని ఇట్జాక్ రాబిన్ బెరూషలేమ్‌లో నేడు ప్రకటించారు.

"శాంతి పాదక్రమం సుదీర్ఘమైనది" అని సాదత్ ప్రకటించడంతో "దశలవారీ" దౌత్య పద్ధతి తిరిగి మొదలు కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

27 సంవత్సరాలుగా పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని అంతమొందించడమే తమ తుది లక్ష్యంగా ఈజిప్టు అధ్యక్షుడు ప్రకటించారు.

రెండు రోజుల చర్చలలో శాంతిసాధనకు ప్రత్యామ్నాయ మార్గాలను సంధానపరచడం చేసినట్టు వారిద్దరూ ప్రకటించారు.

లైబ్రరీ సైన్సులో పరీక్ష

వ్రాస్తున్న గ్రంథాలయాల డైరెక్టర్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద, జూన్ 3— సమర్థత గ్రంథాలయాల డైరెక్టర్ లైబ్రరీ సైన్సులో ఒక పరీక్షకు హాజరవుతున్నారు. 52 సంవత్సరాల వయస్సు కలిగిన డైరెక్టర్ శ్రీ కాలపన్ రామకృష్ణయ్య తన కాలం నిర్వహణకు సంబంధించిన పరిజ్ఞానాన్ని కలుగచేసుకునేందుకు తనంతట తానుగా ఈ పరీక్షకు కూర్చుంటున్నారు.

అందుకు మాసాంవత్సరపరి కలిగిన ఈ లైబ్రరీ సైన్సు సర్టిఫికేట్ కోర్సును లైబ్రరీ సైన్సు సంస్థ నిర్వహిస్తున్నది.

"దేశంలో ప్రస్తుత ప్రజాస్వామ్యం బూటకం"

హైదరాబాద్ సదస్సులో శ్రీ విజయకుమార్ సిన్హా విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— నేడు దేశం ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితి దృష్ట్యా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు దత్యపోరాటం జరపాలని ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ విజయకుమార్ సిన్హా మొన్న ఇక్కడ ప్రబోధించారు.

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రెండు రోజుల ప్రథమ రాష్ట్ర సదస్సులకు వివేకవర్ధిని కాలేజీలో మొన్న ఉదయం శ్రీ విజయకుమార్ సిన్హా ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ సిన్హా ప్రసంగిస్తూ, ప్రజా ప్రయోజనాలకు దోహదకరంగా ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి సైద్ధాంతిక పరిజ్ఞానాలను విస్తరించి ప్రగతిశీల శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని కోరారు.

దేశంలో ప్రస్తుతం వున్న ప్రజాస్వామ్య కేవలం బూటకం. అహింసాయుత మార్గం ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించినట్టు చేయబడుతున్న అభిప్రాయంకూడా పట్టి బూటకం అని ఆయన అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యంవచ్చి ఇప్పటికి 27 సంవత్సరాలైనా ప్రజాపాలన ఊతదారలో ఇప్పుడు పడుతున్నది. ఎందరో యువకులు కిల్లాల పరిజ్ఞానానికిగురై వ్యక్తి దారానికి దిగారు. నగరాలలో నివశిస్తున్న ప్రజానీకంలో చెప్పలేనంతమంది పేద మెట్టప్పైపే తిరుగాడుకుంటున్నారు. తిన డానికి సరిగా తిండిలేక బాల మంది బాలలు గ్రుడ్డివారైనారు. మరెన్నో దుర్గతులకు లోనవుతున్నారని శ్రీ సిన్హా అన్నారు.

స్వాతంత్ర్య పోరాటకాలంలో జైళ్ళలో పెట్టబడినవారు ప్రస్తుతం జైళ్ళలో మగ్గుతున్నంతమంది వుండేవారు కారు. పైస్థాయిలో అధికారులు, రాజకీయ నాయకులు, వారి కుటుంబీకులు సృష్టిస్తున్న అవరోధాలకు ఎన్నో వున్నాయి.

ఇలాంటివారి ఆట కట్టించుటకు యువకులు ముందుకు రావలసిన తరుణమిదేనని శ్రీ సిన్హా చెప్పారు.

ప్రజాస్వామ్యం నిర్మించడానికి నిర్మాణాత్మకమైన ఉద్యమాలలో యువకులంతా కలసి కట్టుగా పాల్గొనాలని ఆయన చెప్పారు.

తొలుత ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరమణయ్య ప్రసంగిస్తూ ప్రజాదేవత స్థాయి నానాటికి దిగజారుతున్న ఈ వైరాగ్యాన్ని, దేశంలో ఆర్థికపరిస్థితిని రద్దు చేయాలని, ఈ ఎన్నికల పరిపాలనలో మార్పు రావాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సదస్సులో తీర్మానించడం జరుగుతుందన్నారు.

అదనపు సమావేశకర్త శ్రీ ఎస్. వెంకటకృష్ణ సంఘం నివేదిక చదివారు. కార్యవర్గంలో సభ్యులు శ్రీ సింగారాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ ఉద్యోగులు కొందరు రూపొందించ కాలపరిమితి పరిపాలనాపరమైన సమయం అనుకున్నదైనప్పటికీ ప్రజాస్వామ్యం దన్నారు. ప్రస్తుత ధ్యేయపరి వల్ల బాగుపడుతున్నవారే దాన్ని ప్రజాస్వామ్య మంటున్నారని, దాని మందికి అసలు ప్రజాస్వామ్య మంటేనే తెలియదన్నారు.

విప్లవకవి శ్రీ వరవరరావు శ్రీ విజయకుమార్ సిన్హాను పరిచయం చేశారు.

అమెరికా అధ్యక్షుడు ఫోర్ రోమ్ రాక

రోమ్, జూన్ 3— అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నేడిక్కడకు వచ్చి ఇటలీ ప్రధాన్యాయకులతో చర్చలు జరిపారు. పోప్ పాలను ఆయన దర్శించారు.

ఈయన రెండు రోజుల పర్యటన సందర్భంగా పశ్చిమ యూరప్ కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వస్తే నాటో కూటమి నుంచి తమ దేశాలు వైదొలగుతాయని హెచ్చరించిన నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది.

జగజీవన్‌రామ్ ఢిల్లీకి తిరిగి రాక

ఉదూనాశ్రయంనుంచి నేరుగా ఆసుపత్రికి తరలింపు

న్యూఢిల్లీ, జూన్ 2— కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తన గుండెలో నర్వజనను మధ్యలో పరిమండుగానే ఐ. ఎ. ఎస్. ప్రత్యేక విమానంలో నేడిక్కడికి తిరిగి వచ్చారు.

బరోడా నుంచిలోని కార్డారు వద్ద ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించి కాసు ఎక్కబోయేటప్పుడు ఉండగుడు విపరీత రాయి వల్ల ఆయన తలపెనుకవైపు బాగాయం తగిలింది. విమానంలో ఇక్కడికి వచ్చినప్పుడు ఆయన తలకు కట్టుకట్టి ఉన్నది.

విమానాశ్రయం నుంచి నేరుగా ఆయన తమ నివాసానికి వెళ్ళకుండా ఇనిస్టిట్యూట్‌కు చేర్చారు.

శ్రీ జగజీవన్‌రామ్ వెంట ఆయన భార్య వుంటుడు ఢిల్లీ నుంచి బరోడాకు ప్రత్యేక విమానంలో వెళ్ళిన పలువురు వైద్య నిపుణులు కూడా తిరిగి వచ్చారు.

విమానాశ్రయానికి వచ్చిన తన మనుమరాలిని ఆయన ముద్దాడారు.

శ్రీ జగజీవన్‌రామ్ వాలిపోయి, నీరసంగా ఉన్నట్టు కనపడ్డారు. నెమ్మదిగా విమానంనుంచి ఆయన క్రిందకు దిగారు. కారులో ఆయన ఆసుపత్రికి వెళ్ళారు.

విమానాశ్రయానికి వచ్చిన వారిలో కేంద్ర ప్లానింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. వి. అక్కా, దేశీయాంశాఖ సహాయ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూర్ణిమా ముఖర్జీ, ఢిల్లీ పబ్లిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్ కూడా ఉన్నారు.

ఆయనకు త్వరలో స్వస్థత చేకూరాలని ఆయనను కలుసుకొన్నవారంతా తెలిపారు.

రెండు రోజులపాటు ఆయనను విశ్రాంతి తీసుకోవలసి ఉన్నదని వైద్యులు తెలిపారు.

గుజరాతీ ప్రజలపై "ఏవిధమైన వైరంలేదు"

గుజరాత్ ప్రజలపై "వారెవిధమైన వైరభావం లేకుండా తీర్పు వెలువరించారు" అని బరోడాలో మంచి ఉదయం ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

"మేము, నా సహచరులు మీ కార్డారులో మీకు పరిపాలన ప్రోత్సహించారు. మీ తీర్పు ప్రజాస్వామ్యానికి ఒక విజయం అంటాను. నా సంతోషం. అటువంటి తీర్పులను ప్రేరేపించడంతో ప్రత్యక్షంగా మా పనిలో పాలుపంచుకున్నవారికి కూడా వందనం" అని ఆయన అన్నారు.

ఢిల్లీకి పయనం

బరోడా, జూన్ 2— నిన్న ఎన్నికల ప్రచార సభలో దుండగుడు విసరిన రాయి వల్ల గాయపడిన కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళారు.

గుజరాత్ ఎ. సి. సి. అధ్యక్షుడు శ్రీ భోగీలాల్ పటేల్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చోట్టి అదిరుడు ఆయనకు వీడ్కోలు చెప్పారు.

కార్యకర్తలు, పోలీసులు వీడ్కోలు ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనను గుండెల్లోకి వెళ్ళారు.

ప్రధాని ప్రభృతుల పరామర్శ

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు ఆయనకు ఫోన్ శ్రీ జగజీవన్‌రామ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని డాక్టర్లు తెలిపారు. ఆయన పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వారు సలహా ఇచ్చారు.

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పునరుద్ధరణలో చిక్కులు

ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యవర్గం అభిప్రాయం

శ్రీనగర్, జూన్ 2— జమ్మూ, కాశ్మీర్ సమస్త కాన్ఫరెన్స్‌ను పునరుద్ధరించాలని షేక్ అబ్దుల్లా ప్రతిపాదనను ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యవర్గం నేడు నిరాకరించింది.

అయితే ఈ విషయంలోనే జరిగిన నిర్ణయాన్ని ప్రంట్ సర్వసభ్య సమావేశం 1953 తమకు నేషనల్ కాన్ఫరెన్స్ అని పరిచయిన వైఖరి వ్యక్తీకరించాలని ఈ సంస్థ నిలబడ్డ వ్యవహరించమంటే దాని నిష్క్రియాన్నా యని కార్యవర్గం అభిప్రాయపడినది.

ఈ నిర్ణయం అధికమించడానికి "జట్టుపడుతున్న సంస్థ" అవసరమనుకుంటూ కార్యవర్గం పేర్కొన్నది.

ప్లెబిసైట్ ప్రంట్ సభ్యులలో ఒక వర్గం ఎప్పటికీకూడా షేక్ అబ్దుల్లా కార్యవర్గ సమావేశంలో ప్రసంగించలేదు.

రాష్ట్రంలో నిర్బంధ ప్రజాస్వామిక శక్తులన్నిటికి విడివిడిగా నేషనల్ కాన్ఫరెన్స్‌ను పునరుద్ధరించాలని ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ మిర్జా అఫ్జల్ బేగ్‌కు, కాంగ్రెస్ నాయకుడు శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్‌కు వెల్లడించగా వారిని లక్షలో షేక్ అబ్దుల్లా చూచించారు.

ప్రంట్ కార్యవర్గం అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా షేక్ అబ్దుల్లాకు లిఖిత పరచడానికి ప్రంట్ అధికార ప్రతినిధి తెలిపారు.

సమావేశ కార్యదర్శిని పునరుద్ధరణకన్నా షేక్ అబ్దుల్లా, ఆయన అనుచరులు కాంగ్రెస్‌లో చేరడం మంచిదని శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్ అభిప్రాయపడినట్టు తమ సమావేశంలో చెప్పారు.

లెజిస్లేటర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 3— రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలోను, రైళ్ళలోను లెజిస్లేచర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

శాసనసభ సమావేశం జరుగుతుండగా ఈ విషయాన్ని ప్రకటిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, రాష్ట్రంలోను, విజయవాడ ఏరియాకి అదనపు కిలోమీటర్లు లోపల ఈ సౌకర్యాలు వుంటాయని తెలియచేశారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ బి.ఎన్. మండల్ మృతి

న్యూఢిల్లీ, జూన్ 3— రాజ్యసభ సభ్యుడు శ్రీ బి. ఎన్. మండల్ సోమవారం ఢిల్లీలో తన స్వస్థలమైన మధేపురాలో గుండెపోటుతో మరణించినట్టు ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి ఇప్పుడున్నది. శ్రీ మండల్ దాదాపు ఏడు సంవత్సరాలు లోక్‌సభ సభ్యుడు.

శ్రీ మండల్ కొంతకాలం పూర్వపు సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు. ఆయన అధ్యక్షుడుగా కూడా ఎన్నికయ్యారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు పార్టీలో తీవ్ర సంక్షోభం

మంత్రి శ్రీ సుబ్రతా ముఖర్జీ ప్రకటన

కలకత్తా, జూన్ 3— పార్టీ పరిస్థితి మార్గంలో నడిపేవారుకుడు పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసుకు నేడు అధ్యక్షుడు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ సుబ్రత ముఖర్జీ విన్న చెప్పారు.

"ఇప్పుడు పార్టీలో క్రమశిక్షణ లేదు ప్రజల ప్రయోజనాలకోసం సంస్థను నడిపే వాస్తవ యత్నములు ఇప్పుడు లేదు" అని చెప్పి ప్రదేశ్ కాంగ్రెసు "తీవ్రసంక్షోభం" ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు.

ప్రత్యర్థులతోనూ కాంగ్రెసువాదులందరి తోడ్పాటుతో పార్టీని పటిష్టంచేయాలని, దుకుకుగా పనిచేయాలనీ అనుకొంటున్నట్టు ఢిల్లీ వెళ్ళబోయేముందు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఏడవ లేదీన జె. పి. ఉద్యమం వ్యతిరేక ప్రదర్శన

జూన్ ఎనిమిదవ తేదీన జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఇక్కడ పెద్ద ప్రకటన ప్రదర్శన జరపాలని రాష్ట్ర కాంగ్రెసు గరిష్ఠాత్మి నిర్ణయించినట్టు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా మొన్న ఇక్కడ తెలియచేశారు.

ఈ విషయం గురించి ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్‌తోను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దాదుబాతోను జరిపోయిలో చర్చించినట్టు కూడా ఆయన చెప్పారు.

ఉన్నత స్థాయి సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3— ఇక్కడ జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఎన్నికల వెంగ లలో రాజకీయ పరిణామాలను సమీక్షించారు.

మొదటి సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ రాష్ట్రంలోని తాజా పరిస్థితి గురించి ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీకి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దాదుబాతో వివరించారు.

తదుపరి శ్రీ రాయ్ ప్రధాన మంత్రిని ప్రత్యేకంగా కలుసుకున్నారు.

జంటనగరాలలో కేంద్రప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్థలం

గవర్నరు ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు మీరకు జంటనగరాలలో ఎక్కడయినా కేంద్రప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్థలాన్ని వారు చూపితే రాష్ట్రప్రభుత్వం దాన్ని ఆ పాఠశాలకు కేటాయించగలదన్న ఆశాభావాన్ని గవర్నరు శ్రీ టి. జయరెడ్డి నిన్న వెలిబుచ్చారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విద్యాసౌకర్యం సంఘం వార్షికోత్సవ సందర్భంగా రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

అత్యంత పరిస్థితిలో ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత నిరంతరావసరాలు రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

అత్యంత పరిస్థితిలో, ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత నిరంతరావసరాలు రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

అత్యంత పరిస్థితిలో, ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత నిరంతరావసరాలు రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

సక్సలైట్ ఖైదీల ఉరిశిక్ష రద్దుచేయాలి

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3— సక్సలైట్ ఖైదీలకు ఉరిశిక్ష, కిష్టగౌడ్‌కు ఉరిశిక్షలు రద్దుచేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రెండవరోజు కార్యక్రమంలో ఒక తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది.

ఆత్యంత పరిస్థితిలో, ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత నిరంతరావసరాలు రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

అత్యంత పరిస్థితిలో, ప్రభుత్వోద్యోగుల ప్రస్తుత నిరంతరావసరాలు రద్దుచేయాలని, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఒక దీర్ఘకాలాన్ని అమలు చేయడం జరిగింది.

"ఆర్థికస్థితి కష్టమైనా, నిరాశ అవసరం లేదు"

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 3— దేశ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నప్పటికీ, దానిగురించి నిరాశపడనవసరం అవసరలేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

భారత ఇంజనీరింగ్ పరిశ్రమల సంఘం ప్రథమ వార్షిక సమావేశానికి ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ, దేశంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి గందరగోళంగా వుందని, దీనివల్ల గురించి ఆందోళన కలుగచేస్తున్నదన్న సంఘం అధ్యక్షుడు శ్రీ పి. కె. నందా అభిప్రాయాన్ని తిరస్కరించారు.

ఉన్నతికి రోటు బడ్జెట్ విధానం అవసరమన్న శ్రీ నందా అభిప్రాయంతో శ్రీ సుబ్రహ్మణ్యం ఏకీభవించలేదు. వర్తమాన ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం ఒక దుర్గుణ అని ఆయన అన్నారు.

ఉన్నతస్థాయం కొంతవరకు ద్రవ్యోల్బణం పుంజుకున్న శ్రీ నందా సూచనను మంత్రి తిరస్కరించారు. ద్రవ్యోల్బణం పూర్తిగా నిరోధించడం లక్ష్యంగా వుండాలన్నారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టి, ఉన్నతికి ప్రోత్సాహం దారికి పెట్టడం తర్వాతనే ప్రభుత్వం చేపట్టిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

1974 సెప్టెంబరులో ద్రవ్యోల్బణం వార్షిక రేటు 30 శాతం వుండగా, 1975 మార్చినాటికి అది శాతానికి తగ్గిపోయిందన్నారు.

పరిశ్రమలో మాంద్యం ఏర్పడిందనడానికి ఆధారాలులేవని మంత్రి అన్నారు.

ఎగుమతులు అభివృద్ధిచేయవలసిందిగా ఆయన ఇంజనీరింగ్ పరిశ్రమను విజ్ఞప్తి చేస్తూ, 1973-74లో ఎగుమతుల కిలువ 191 కోట్ల రూపాయలు కాగా, 1974-75లో 300 కోట్ల అయినట్టు చెప్పారు.

అస్సాంలోని నౌగాంగ్ జిల్లాలో ఆకలిచావులు

సోషలిస్టు, మార్క్సిస్టుపార్టీ నాయకుల వెల్లడి

గౌహతి, జూన్ 3— అస్సాంలోని నౌగాంగ్ జిల్లాలోగల దోహదర్ ప్రాంతంలో 1400 వ్యవసాయ కుటుంబాలవారు ముఖ్యంగా గిరిజనులు దుర్భిక్షంవల్ల ఫల

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DS/W/BZA/11/75

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకు గాను సీలు విధిగా వేలువేసిన వరిక్ టెండర్లు 28-6-1975 తేదీ గం. 15.00 ల వరకు కోరబడు చున్నవి.

టెండరు నెంబరు	పని యొక్క పేరు	మనూరు విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్
74/75	కాజలి మరియు తెలు స్టేషన్లమధ్య ప్రస్తుతం వున్న నెం. 188 లెవెల్ క్రాసింగుకు బదులుగా రెండువద్ద ఉద్దేశింపబడిన రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణము (2 × 13.98 మీ) మూడు ఆర్. సి. సి. బిమ్స్ మరియు వాటి పైన	రు. 2,04,000/-	రు. 5,100/-
75/75	విశాఖపట్నం-10 గంజల పీపు వర్కింగ్‌కు వస్తాంధించి లోకో స్టాఫుకు రెస్టింగ్ రూములో అదనంగా 24 బెడ్లు	62,500/-	1,563/-
76/75	వరంగల్ వద్ద డిపోస్థలి దొనకొండ మరియు గ్రోణాపురం స్టేషనుల మధ్య లిడీ లోకోషెడ్‌వద్దు పెయింటింగ్ (మూడు అయిదుమంది మాత్రమే)	70,500/-	1,763/-

